



# చిట్టారెడ్డి సూర్యకుమారి

వానలు వెలిసి. చల్లని పిల్లగాలుల్లో తేలి పోతున్న మబ్బు తునకలు జలజలమని నీటి బిందువులను చల్లిపోతున్నాయి. ఇంద్ర ధనుస్సు వంగి మబ్బుల్లో నుంచి ఆకాశానికి వారధి వేసింది.

నులివెచ్చని ఎండలో వర్షపు చినుకులు. అపురూపంగా వున్న ప్రకృతి దృశ్యం. 'సుజన' మనస్సును తాకలేదు

సుజన చేతిలో వున్న పుత్తరం చిరుగాలికి రెపరెప లాడుతూంది. బోనులోవున్న సింహం మాదిరిగా ఆమె మనస్సు ఆరాటంగా, అసహనంగా వుంది.

సుజన ఇద్దరుబిడ్డలకి తల్లి. పెద్దవాడు రంజన్. చిన్నది మనోరంజని. కోరిన కోక ఇష్టమైన నగ తెచ్చిఇవ్వగలిగే భర్త, పరిమిత కుటుంబం సుఖంగ, ఆనందంగ వుందని చూడగానే తెలిసిపోతుంది

ప్రతి స్త్రీ కోరుకునే జీవితం తనకుందని చల్లని సంసారంలో తన బ్రతుకూ హాయిగ గడచి పోతుందని తలచింది. కాని, కానితన లోటేమిటో ఎవ్వరికి చెప్పకోలేనిది. చెప్పకున్నా తేలిగ్గా నవ్వేస్తారు.

హృదయాన్ని కళ్లల్లో పెట్టుకొని ఆ పుత్తరాన్ని చూసింది కన్నీళ్ళు వుప్పొంగివచ్చాయి. ఉత్తరాన్ని గుండెమీదకి చేర్చుకుంది.

గదిలో దీపం వెలిగింది సుజన వులిక్కి పడింది

'చీకట్లో వున్నావేం' అంటూ వచ్చిన చర్న నిరంజన్ సుజన గుండెలపై వున్న పుత్తరం వైపు ప్రశ్నార్థకంగా చూశాడు ఆ వుత్తరాన్ని చూసి, చదవకుండానే తిరిగి ఇస్తూ.

"ఏమంటున్నాడు నీ కొడుకు!" అంటూ వెనుతిరిగాడు.

"ఆ చిన్నవాడిమీద మీ కెందుకు పగ ఎందుకు కక్ష సాధిస్తున్నారు. ఏమైన ఉంటే నామీద తీర్చుకోండి" అని అందామనుకుంది అతి దుఃఖంతో మాట బయటికి రాలేదు ఆ తల్లి హృదయం విలవిల లాడింది

'ఏంఅమ్మా ఎక్కడికి వెళ్ళావు ?'

ఆ కంఠంలో తండ్రి ప్రేమ తొణికింది

"పార్కుకి వెళ్ళాను డాడీ!" పాప డాడీ మీద ఎక్కి ముద్దు ఇచ్చింది. చీకటి పడే వరకు పార్కులో వున్నందుకు పనిపిల్లని చివాట్లు పెట్టుతూ పాపని బాత్‌రూము వైపుకి తీసుకువెళ్లాడు నిరంజన్. తండ్రి సబ్బుతో కాళ్ళు చేతులు కడుగుతుంటే పాప గుక్క తిప్పకోకుండా కబుర్లు చెప్పతూంది.

ఆ తండ్రి మనస్సు అర్థం చేసుకోలేక పోతుంది. ఆతని పోలికలో వున్న పాప అంటే ప్రాణాలు. తల్లి పోలిక కొడుక్కి అదృష్ట మంటారు. కాని ఆ కొడుకంటే తండ్రికి పడదు ఎదురుగా వుంటే చిటపటమంటూనే వుంటాడు వాణ్ని ఎత్తుకున్నట్లు, ముద్దు చేసినట్లు గురే లేదు. ప్రథమ సంతానం అపురూపం. తొలి [illegible] చిహ్నం. ఇద్దరూ కలసి [illegible]మంటారు

కొడుకును [illegible] తాకనట్లుండే మనస్సు కలుక్కుమనేది [illegible] మాట [illegible] మన స్సుండ బట్టక [illegible] అమ్మతో చెప్పింది

"కొందరు [illegible] తల్లీ! పసి గుడ్డును ఎత్తుకోను [illegible]. కొందరికి ఇష్టం వుండదు. ఎత్తుకోను చేతకాక భయం వుంటుంది. ఇంతెందుకు మీ నాన్న గారు నడిచేంతవరకు ఎత్తుకోరు" అని చెప్పింది.

రంజన్‌కి మాటలు వచ్చాయి, స్కూలుకి వెళ్ళాడు. అతనిలో మార్పులేదు.

"కూతురంటే ప్రాణం, కొడుకుని ఆమడ దూరంలో వుంచుతారు!" అని తన స్నేహితు రాలితో చెప్పకుంది

ఆ స్నేహితురాలు పక పక నవ్వింది.

# గుడ్ బై

"మగ పిల్లాడు! అందునా పెళ్ళయిన వెంటనే పుట్టుకువచ్చాడు నీ ప్రేమను పంచలేక పోయాడు. జెలసీ మరేం కాదు. క్షణం పడని తండ్రి కొడుకులను చూశాను" అని చెప్పింది.

కొడుకు సమీపమే సహించలేనట్లు ఐదో ఏడు నిండకముందే హాస్టలున్న స్కూల్లో చేర్పించాడు.

"నీ ప్రేమతో వాణ్ని పాడు చేస్తావు. మంచి క్రమశిక్షణలో పెరగాలంటే హాస్టల్లో వుండక తప్పదు పిల్లవాడి భవిష్యత్తు చూడు. పిచ్చి వేషాలు కట్టేయి!" అని ఏడుస్తున్న సుజనను ఓదార్చాడు

ప్రతిరోజు కొడుకుని చూసుకు వచ్చేది. అక్కడి టీచర్స్‌కి, ఆయాలకి చెప్పి, చెప్పి వచ్చేది. తల్లిని చుట్టుకుపోయి వదిలేవాడు కాదు.

రంజన్‌కి హాస్టలు జీవితం అలవాటైనా, వచ్చి వెళ్ళున్న అమ్మవైపు బిక్కు బిక్కు మని చూస్తుంటే చెప్పలేని బాధ కలిగేది. ఆ రాత్రి అంతా నిద్ర పట్టేది కాదు. నిద్ర పోతున్న భర్తను లేపి "ఏమండీ! మీరు వీధిబడిలోనే కదూ చదివింది. మీరు చెడి పోలేదుగా ఇప్పటికీ మీ అమ్మను చూడకుండ వుండలేరు" అని అడిగేది.

క్రమశిక్షణ అంటూ కఠినంగ పెంచినా రంజన్‌కి ఆ తండ్రి అంటే అణువణువునా ప్రేమ 'డాడీ! డాడీ' అంటు కలవరించి పోతాడు విసుగు, చిరాకు, కోపాలే తండ్రి నుంచి చవి చూసింది

పాప పుట్టింది. పొత్తిళ్ళల్లోని పాపని అతి సున్నితంగ జాగత్తగా ఎత్తుకుంటే సుజన ఆశ్చర్యంగ చూసింది. తండ్రి ప్రేమ నంతా పాప పొందుతుంటే ధ్రువుడిలా దూరంగ వుండి చూసే కొడుకుని ఎత్తుకొని ముద్దాడి తల్లి ప్రేమలోని మాధుర్యం చూపేది సుజన.

వున్నవూర్లో స్కూలు, కాలేజీ వున్న పబ్లిక్ స్కూలు అంటూ దూర ప్రదేశానికి పంపేశాడు. పెద్ద క్లాసుల్లో సీటు దొరకదు. పోటీ ఎక్కువ. అందుకే జాగ్రత్తపడి చిన్న క్లాసులోనే మంచి స్కూల్లో చేర్పించి భవిష్యత్తుకు పునాది వేశాడు అని అందరూ భర్తను అభినందిస్తుంటే సుజన తికమక పడింది. మనస్సును కూడదీసుకొంది.

జ్వరం వచ్చిందని అమ్మని, డాడీని చూడాలని వుందని రంజన్ వ్రాస్తే మనస్సును గట్టిపరచుకో లేకపోయింది.

దింటులో తల దూర్చి పడుకున్న సుజనను చూశాడు. నిద్రపోతున్నట్లున్నా ఆమె మూగగా ఏడుస్తున్నదని గ్రహించాడు. అలా పడుకున్న సుజను చూస్తుంటే మనస్సు అర్ధమైంది లేచి ఓదార్చి ఆమె ఇష్టాన్ని తీర్చాలనిపించింది. కాని కాని తనకాశక్తి భగవంతుడు ఇవ్వలేదు సుజనా అని అనుకున్నాడు.

బాబుకి జ్వరం వచ్చింది వెళ్ళి తీసుకు రమ్మంది "చిన చిన్న జ్వరాలు పిల్లలకి రావడం మామూలేను అక్కడ సంరక్షణకి లోపం వుండదు. చీటికిమాటికి వస్తే అదే అలవాటవుతుంది స్కూలు పోతుంది' అన్నాడు.

"నేను వెళ్ళివస్తాను.' అంది.

"పాపకి బడిపోతుంది"

"మీరైన చూసిరండి"

"నాకు బోలెడు పనులు"

మరి అడగలేదు సుజన. బ్రతిమాలలేదు, ఏడ్వలేదు, మౌనం వహించింది అభిమానం వున్న ఆమె మరేం చేస్తుంది. పదేళ్ళకాపురంలో ఒక్క తప్పు పట్టలేకపోయాడు భార్యగా తల్లిగా గృహిణిగా తన ధర్మాన్ని నెరవేర్చింది. నెరవేర్చు తుంది.

సుజనను మొదటిసారి చూడగానే తనను ఆకర్షించింది ఆమె అందంకాదు. అకళ్ళలో కనుపించిన భావాలు. ఎదుట మగవాడికంటే తను ఏందులోను తక్కువకాదు అన్నభావం చూడగలిగాడు.

ఇద్దరికి యేకాంతం కలిగించి పెద్దలు తప్పుకున్నప్పుడు, 'ఎవరినైన ప్రేమించారా' అని అడిగాడు. కళ్ళెత్తి సూటిగా నిర్భయంగా చూసింది. అవుననలేదు. కాదనలేదు.

భార్యను ఎంతగనో ప్రేమించాడు. సరిగ్గా తొమ్మిది నెలలకి కొడుకునిచ్చింది.

ప్రథమ ఫలం కొడుకైనా, ప్రేమించ లేక పోయాడు. ఎందుకు? ఎందుకూ? అసహనంగ అటు ఇటు పొర్లి నిద్రలోకి జారి పోయాడు.


* * *

బడికి పోతున్న పాప బుగ్గను ముద్దు పెట్టుకున్నాడు. వెచ్చగావుంది వళ్ళంతా తడిమి చూసి "పాపా! జ్వరంగ వుందా" ఆతరంగ అడిగాడు. వాతావరణంలో శరీరం ఉష్ణోగ్రత విలావుందో విన్నట్లుగా తనపొట్ట నుదురు పట్టుకుని చూసుకున్నాడు.

"పరీక్ష వుందట బడికి పోనివ్వండి" వెనుకనేవున్న సుజనఅంది,

నీవు తల్లివేనా? అన్నట్లుగా చూసి "మన కోసం చదువులుకాని, చదువులకోసం మనం కాదు" అంటూ హడావుడిగా పాపను ఎత్తుకొని డాక్టరు దగ్గరకి పోతున్న భర్తను సుజన చూస్తూండిపోయింది.

* * *






ఆరోజు నిరంజన్ ఇంటికి వస్తూ పాపకోసం చేతునిండుగ ఏవేవో తెచ్చాడు:

'పాపా!' అంటూ వచ్చిన అతనికి ఎదురుగా 'డాడీ!' అంటూ చిత్రరంజన్ వచ్చాడు. ద్వారంలో నిల్చున్న సుజన నవ్వుతూ చూస్తుంది. కన్నుల్లో కొంటెతనం నవ్వులో చిలిపితనం ముఖానికి మరింత అందాన్ని తెచ్చాయి.

హృద్యంగ వున్న ఆమెని హృదయానికి చేర్చుకునేవాడు ఆనందానికి అంతరాయంలా చిత్రరంజన్ కనుపించాడు. భృకుటి ముడిచి 'ఎప్పుడు వచ్చావ్? ఎలా వచ్చావ్?' అన్నాడు

ఆ కంఠంలోని కోపానికి రంజన్ అడుగు వెనక్కు పడింది. అమ్మవైపు చూశాడు- సుజన పదేళ్ళ కొడుకుని ఎత్తుకొని చెంపలు నిమురుతుంటే సిగ్గుగా తల్లి భుజంపై వాలిపోయాడు

"చూసి రమ్మని రంగన్నని పంపాను, జ్వరంలో ఫిట్సు కూడా వచ్చాయట. కొన్ని రోజులు ఇంట్లో వుంటె మంచిదని ప్రిన్సిపాల్ పంపించాడు...."

చిత్రరంజన్ బాగా చిక్కిపోయాడు ముఖంలో కళ్ళే కనుపిస్తున్నాయి. తల్లిపోషణ అవసరమనిపించింది. మరేం అనలేకపోయాడు.

అలావచ్చిన చిత్రరంజన్ని మరి పంపలేదు సుజన. అక్కడే వున్న ఇంగ్లీషు మీడియం స్కూల్లో చేర్పించింది.

కంటికెదురుగ రంజన్ వుంటే తప్పిపోయిన కొడుకు మరల దొరికినంత సంతోషంగ వుంది సుజనకు.

ఆ సంతోషంలో ఆ చిన్ని హృదయానికి కలిగిన గాయాన్ని గుర్తించలేకపోయింది.

ఎప్పుడో సెలవులకి వచ్చి, వచ్చినంత తొందరగ గడిచిపోయే రోజుల్లో ఏ విషయమైనా పట్టింపుగ ఆలోచించే తీరిక, గ్రహింపు చేసుకునే పెద్ద మనస్సు వుండేవికావు. ఒకే తల్లి తండ్రి పిల్లల్లో తండ్రిచూపే ప్రేమలో పక్షపాతం అడుగడుగునా చవిచూస్తుంటే ఆ చిన్నారి మనస్సు చివుక్కుమంటూ ముడుచుకుపోయేది. చెల్లిచిన్నది కనుక ఒకపాలు ఎక్కువ మురిపెం చేయడం బాగానేవుంది. చెల్లి అంటే తనకీ ప్రేమే! కాని...కాని డాడీ తనను ఎందుకు ఇల్ట్రీట్ చేస్తారో అర్థం అయ్యేది కాదు.

చెల్లిని ఎత్తుకున్నట్లు ఎత్తుకోకపోయినా ముద్దు చేయకపోయినా ( పెద్దవాడ్నిగా ) మంచిగ మాట్లాడ వచ్చుగ! అసహ్యంగ, అంటరాని వాడికిచ్చినట్లు మిఠాయి పొట్లం విసిరేస్తుంటే — మరి దగ్గరకు చేరలేక పోయేవాడు. ఏదో జబ్బు చేసినట్లనిపించేది. అలాంటి ఆలోచనలో వున్న చిత్రరంజన్లో చురుకుదనం వుత్సాహం లోపించాయి. చదువులో వెనుక పడ్డాడు. ఆ మానసిక బాధ గ్రహించలేని సుజన చిత్రరంజన్ని ఇక్కడకి తెప్పించి పొరపాటు చేశానా! అని అనుకోకపోలేదు.

"ఏమండీ! బాబుకి కాస్త పాఠాలు చెప్పండి!" అని హెచ్చరించింది.

నిరంజన్ "ఏవీ! నీ పుస్తకాలు—ఎందుకు చదవటంలేదట! ఎలా? మీఫాదర్(ప్రిన్సిపాల్) రిపోర్టు చేశాడు, అని అంటే చిత్రరంజన్ సంబరంగా పుస్తకాలు పట్టుకువచ్చి కూర్చున్నాడు. ఏ కాస్త లెక్క తప్పు చేసినా. స్పెల్లింగ్ తప్పు వ్రాసినా "ఏమిటీ! ఈ చిన్న లెక్క రాదూ...ఇంగ్లీషులో ఇన్ని బూతులు వ్రాస్తున్నావా! ఇంతకాలం నీవు చదివిన చదువు ఇదా?..." అంటూ చేతిలో ఏం వుంటె దాంతో తల మీద కొట్టేవాడు. దరిదాపుల్లో సుజన వుంటె మరీ విజృంభించేవాడు.

అమ్మ ఎక్కడ వింటుందోనని సిగ్గుపడి వచ్చే ఏడ్పును దిగమింగేసేవాడు. ఎంత కొట్టినా ఏడవనివాడ్ని చూస్తుంటే చిరెత్తినట్లు చెంపలు వాయించేవాడు.

సుజన అడప దడప భర్త కొడుకుని కొట్టుతుంటే చూసినా చూడనట్లుండేది చదువు దగ్గిర ఆ మాత్రం భయం పెట్టాల్సిందే ననుకునేది. దెబ్బలు తిన్న రోజు అందరూ నిద్రపోయే సమయాన చిత్రరంజన్ ఏడ్చి ఏడ్చి బరువు దించుకొని నిద్రపోయేవాడు.

బాగా దెబ్బలు తిన్నరోజు మొండికి పడినట్లు హోమ్వర్క్ చేయకుండా బడికి వెళ్ళేవాడు. అక్కడా ఫాదర్తో దెబ్బలు తిని క్లాసు బయట నిలబడేవాడు. తనను తాను అలా శిక్షించుకుంటే ఎవరినో సాధించి కక్ష తీర్చుకున్నట్లు భావించేవాడు.

ఆ సాయంకాలము స్కూలు నుంచి వస్తుంటే ఫాదర్ తన రూముకి చిత్రరంజన్ని పిలుచుకు పోయాడు. మరికొన్ని 'తిట్లు' పెడతాడు అనుకుంటూ మొండి మనిషిలా నిల్చున్నాడు.

తెల్లని ముఖం వాడిపోయింది. చెదరిన వుంగరాల జుట్టులోంచి ఒక పాయ కంటి మీద పడింది. గుండ్రని పెద్ద కళ్ళు, నిర్భయంగ చూస్తుంటే ఫాదర్ మెల్లిగ నవ్వుతూ దగ్గరకు తీసుకొని నుదుటిమీద వెంట్రుకలు సరిచేసి 'నీకు హెయిర్కట్ అవసరము మై బాయ్!' ఇంగ్లీషులో అన్నాడు.

"రంజన్! నీవు స్వతహాగా తెలివైనవాడివని నీ కళ్ళే చెప్తున్నాయి. పబ్లిక్ స్కూలు స్టూడెంటుని! ఎందుకు హోమ్ వర్క్ చేయలేదు! ఆరోగ్యం సరిలేదా? నీకు కష్టమైన లెసన్స్ నా దగ్గరకు వచ్చి చెప్పించుకో... నీకు కష్టమేంటి?" అని లాలనగా ఫాదర్ అడుగుతుంటే మొండితనం ఆవిరైపోగా ఫాదర్ని కరుచుకుపోయి వెక్కి వెక్కి ఏడ్చాడు.







# గుడ్ బై

ఫాదర్ మరింకేమీ మాటాడలేదు వీపు నిమురుతూ మౌనంగా ఓదార్చాడు.

ఏదో ఆ పిల్లవాడ్ని మానసికంగ బాధిస్తుంది. రేపు పేరెంట్స్‌ను పిలిచి సంప్రదించాలని అనుకున్నాడు.

"చిత్తరంజన్ నీవు మంచివాడివి, బాగా చదువుతావు కదూ! నేను నీ ఫాదర్‌ని, నీకేం భయంలేదు. నీలాంటి పిల్లలకే దేవుడు తోడుగా వుంటాడు..." అలా ఓదార్చి గేటు వరకువచ్చి వదలి "రేపు హోంవర్క్ చేసుకు వస్తావు కదూ!" నవ్వుతూ అడిగాడు.

తను పెద్దయినాక ఫాదర్‌అవుతాను అని అనుకుంటూ తేలికపడిన హృదయంతో ఇంటికి వెళ్ళాడు.

'అమ్మ ఇంట్లో లేరు. చెల్లిని తీసుకొని పేరంటానికి వెళ్ళారు బల్లమీద టిఫిన్‌వుంది తినండి బాబు!' అని రంగన్న చెప్పాడు అమ్మ వచ్చాకే తింటా! రంజన్ తల ఎగురవేశాడు. ఇంగ్లీషు వ్యాసం రేపు చూపించాలి. నోట్సు లేదు. కొనాలి తాళాలు సుజన ఎక్కడ దాస్తుందో తెలుసు. బీరువాలో నుంచి పర్సు తీశాడు.

నోట్లల్లో రూపాయకోసం చూస్తున్నాడు. ఆ సమయంలో భుజంమీద చెయ్యి పడగానే వులిక్కిపడ్డాడు. నిప్పులు కురిపిస్తున్న తండ్రి కళ్ళను చూసి భయంతో ముడుచుకు పోయాడు. చెళ్ళుమన్న చెంప దెబ్బతో యాలి అవతల వెళ్ళి పడ్డాడు. కోపంతో నడుంకున్న బెల్టు విప్పుతుంటే చెంతకు చెయ్యి ఆనించుకొని తనను ఎందుకు కొట్టేనట్టు ?! అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తూ తెస్తుంటె వీపుపై బెల్టు దెబ్బ పడింది.

అమ్మా! అంటూ అప్రయత్నంగా గావుకేక పెట్టాడు. దెబ్బమీదదెబ్బ పడుతుండగా సుజన లోనికి వచ్చింది. "అమ్మో! అమ్మో! బాబుని చంపేస్తున్నారు" బాబు దెబ్బలకి అడ్డు నిల్చుంది. ఆ దెబ్బ సుజన వీపుపై చుర్రుమంది.

బెల్టు దూరంగ విసిరేస్తూ "వెధవ దొంగతనం మొదలుపెట్టాడు. సుజనా — వాడు పర్సులో డబ్బు కొట్టేస్తున్నాడు" సంజాయిషిగా చెప్పుతుంటే తనను పొదివి పట్టుకొన్న అమ్మ చేతుల్లో వెక్కి వెక్కి

ఏడుస్తున్న చిత్తరంజన్ ఏడ్పు మాని కళ్ళు పెద్దవి చేసి చూశాడు.

ఆ కళ్ళలో కనుపించిన ఆశ్చర్యం, కోపం — బాధ గురించో వ్యక్తం చెయలేని భావాలు చూసి నిరంజన్ నిలిచి మాట్లాడలేక పోయాడు. తొందర పడ్డానా! అనుకుంటూ ఆ గది నుంచి బయటకి వచ్చేశాడు.

తన కన్నకొడుకు తన చిత్త దొంగతనంగ డబ్బులు తీస్తాడని నమ్మలేని సుజన "డబ్బులో ఏంపని వచ్చిందీ! అంది చొక్కా విప్పుతూ.

'నోట్సు కొనుక్కుందామనుకున్నాను' జేబు నుంచి బయట పడిన రూపాయి నోటు వంక చూశాడు. ఇష్టంలేని కంఠంతో దుఃఖం లేదు

వీపుమీద వాతలు ఎర్రగా తేలాయి వాటిని చూసి సుజన పెద్దగా ఏడుస్తుంటే చిత్తరంజన్ చొక్కా వేసుకుని పుస్తకాల బల్ల దగ్గరకు వెళ్ళాడు.

తన ఇంట్లో అవసరానికి డబ్బులు తీసుకోవటము దొంగతనమా? పిల్లాయి ఇష్టం వచ్చినప్పుడు చిల్లర డబ్బులు తీస్తుంది. అది దొంగతనము కానప్పుడు ఇదేలా అవుతుంది? రంజన్ మనసు విపరీతంగా ఆలోచనలో పడింది.

"బాబును అనవసరంగా అన్ని దెబ్బలు కొట్టాడు. ఎందుకు తీసావ్? ఏం అవసరం వొచ్చింది! అని అడగలేదు. దొంగనుచేసి నిర్దయగా బాదాడు నిరంజన్. అతన్ని అర్థం చేసుకోలేక పోయింది. భూపుణ్ని అప్పు దూరంగా చూసుకుంటాడు. కొడుకుని శత్రువులా చూస్తున్నాడు. ఈర్ష్య ఇలా వుంటుందా? తన పూహాకందని దేదో వుంది. ఏమిటి! ఏమిటి! ఎవర్ని అడగాలి! దేవుడా! దీనికి పరిష్కారం లేదా! బాబుని అమ్మదగ్గర వుంచాలి. వాడి చిన్న మనస్సుకు దెబ్బ తగలక ముందే ఏదో ఒకటి చేయాలి' అని సుజన అనుకొంది.

ఆ రోజు కాంపోజిషన్ వ్రాయలేదు. మాస్టారు మళ్ళీ పాఠర్ దగ్గరికి పంపుతాడు. కారణం ఏమని చెప్తాడు. జ్వరం వచ్చి వట్టున్నా చిత్తరంజన్ పంచిని బజాన తగిలించుకొని స్కూలుకి దారి పట్టాడు.

దారిలో చెట్టు క్రింద పిల్లలు గోలీలు ఆడుతున్నారు, అతను ఎప్పుడు వచ్చాడో ఏమో! ఆటలాడే ఒక పిల్లాడిని జబిరి పట్టుకొని చాలా దెబ్బలు కొట్టుతూ ఈడ్చుకు పోతుంటే ఆ పిల్లాడి ఏడుపులకి ఎందరో అక్కడ గుమ్మిగూడి పోయారు ఒకరిద్దరు వారించబోయారు. అంతలో ఆ పిల్లాడు వదిలించుకుని పరుగు తీశాడు. అతను బండ బూతులు తిడుతూ వెంటబడ్డాడు.

"ఎవ్వరిది ప్రతికేది తెలియకుండా కొట్టి చెప్పులు మూసేలా వున్నాడు - వాడి అన్నానా?" గంపలు పట్టుకుని చోద్యం చూస్తున్న ఒకామె అంది.

"ఆ పిల్లాడు వాడికి పుట్టలేదని అనుమానం. తాగినప్పుడెల్లా బయట పడతాడు. సొకు దొరికితే చాలు వాణ్ని చావ తంతాడు." ఆ ఇంట్లో సంగతి బాగా తెలిసినామె అందుకొంది.

చిత్తరంజన్ వాళ్ళ మాటలు స్పష్టంగా విన్నాడు. ఆ చెట్టు కిందనే కూర్చున్నాడు.

చీకటి పడుతుండగా ఇంటిదారి పట్టాడు. అమ్మ ఆత్రంగ బాటవైపు చూస్తుంది. (తనకోసమే) మనస్సు పెద్దగా రోదిస్తుంది. అమ్మ అలాటిదనుకొంటే నవ్వొచ్చాలని పిస్తుంది. ప్రేమపంతా కళ్ళల్లో నింపుకుని అందోళన పడుతున్న అమ్మను చూశాడు. అమ్మ ప్రేమను పూర్తిగ చవిచూసిన చిత్తరంజన్ నా అమ్మ అలాటిది కాదు. ఎన్నటికీ కాదు. అమ్మ దేవత. అనుకుంటూ ఇంట్లోకి వచ్చాడు.

అమ్మ స్నానం చేయిస్తుంటే వద్దనలేదు. అమ్మ అన్నం కొసరి కొసరి తినిపించింది. కడుపు నిండినా వద్దనలేదు. బల్లమీద పుస్తకాలన్నిటికీ అట్టలు వేసి. క్రొత్త పుస్తకాలు అంటించి వున్నాయి. కొత్త నోట్సుల దొంతర ఒక పక్కన వుంది. బాబును మురిపించి మారిపించి పడుక్కు మీద అలక్ష్యం కలిగించాలని సుజన ప్రయత్నము. పని చేసుకుంటూ అప్రయత్నంగా తిరిగి చూసింది సుజన.

దీర్ఘంగ చిత్తరంజన్ తననే చూస్తున్నాడు. ఏదో అడగాలని, ఏదో చెప్పాలని వున్నంది వాడి వైఖరి.

అవ్యక్తమైన ప్రేమ పొంగుకు వచ్చింది. దగ్గరకు వెళ్ళింది. హృదయానికి హత్తుకొని 'బాబూ! ఏం ఆలోచిస్తున్నావు? ఏందానికైనా నీకు ఈ స్కూలు నచ్చలేదా! అమ్మమ్మ దగ్గరకు వెళ్తావా? ఆ స్కూల్లో నేను ...ఏం...నాయన్న నీకు అన్ని నేర్పిస్తారట మాస్టర్లు కొట్టరు అని చెప్తానుంటున్నది.' చెప్పలేకపోయింది.

'నాన్నకి దూరంగా వుండాలనుకుంటున్నది


## ఉద్యోగులంతా అత్యున్నత పదవికి ప్రాకడం ఎట్లా?

/ పి. పి.: భల్పుర్స్: ఆవీ తెమ్మకోకుండా; ప్రయత్నం చేయకుండా / ఈ సూత్రాలు పాటించండి!

(1) పొద్దున్నే ఆఫీసుకు వచ్చేయండి — (పేపర్లు, మాగజీన్లు వుంటాయిగా అవి చదువుకోవచ్చును.)

(2) లంచ్ టైము రెస్టు తీసుకోకండి. (ఆనక తీసుకుందురు గాని) పుదయం మరిచిపోయిన సొంత పనులు చూసుకోండి.

(3) టైము కాంగానే లేచి వెళ్ళిపోకండి; మీ సీట్లోనే కాలక్షేపం చేయండి — (మీ పై అధికారి బోలా పడి కపిసం వారానికి నాలుగు సార్లైనా మిమ్మల్ని పిలిచి నో అరకప్పు టీ పోస్తాడు)

(4) ఏ తప్పయినా రెండోసారి చేయకండి. (వోసారి చేయవచ్చునన్న మాట)

(5) మీ 'ఖాతా' దారులను సొంత సోదరుల వలె ఆదరించండి. (కంపెనీ లిటిగేషన్ లో యిరుక్కుంటె పోనివ్వండి)

(6) మీ ఎదుట గడియారం పెడితే వుంది ఎప్పుడు వెళ్ళుతుందా? అని ఎదురు చూడకండి ... క్యాలండర్ మీద దృష్టి పెట్టుకున్నట్లుండండి (సంధి యుం ఎవరో కొట్టేస్తారు)

(7) మీ కార్యాలయ రహస్యాలను మీ కింది వారితో చర్చించండి. దీనివల్ల మీ విశ్వాసం పెరుగుతుంది!

[యు. ఎ. ఎస్. టి. నుంచి]

అమ్మ; తనను చూడకుండ వుండలేని అమ్మ ఇంటి నుంచే పంపేయాలను కుంటుంది. చిత్తరంజన్‌కి అర్థం అయింది.

* * *

పూర్తిగ తెల్లవారలేదు. సుజన బాత్ రూములోకి పోతూ అలా చిత్తరంజన్ వున్న గదిలోకి చూసింది.

చిత్తరంజన్ పడక మీద లేడు. కడుపు పట్టుకొని నేలమీద మెలికలు తిరిగి పోతున్నాడు. పరుగున వచ్చి బాబును పట్టుకొంది. వళ్ళంతా చెమటలు పట్టి చల్లగా చల్లగా వుంది. నోట నురుగు, ముక్కుల్లో రక్తం చూసి పిచ్చిగా కేకలు పెట్టింది.

నిరంజన్ పరుగున వచ్చాడు. "బాబూ! బాబూ!" ఏడుస్తుంది సుజన. మంచం అవతల పడిన పాకెట్టు చూశారు. ఎలుకల మందు. నిరంజన్ వణకిపోతూ నిశ్శబ్దంగ యమయాతన పడుతున్న బాబును భుజాల మీదుగా ఎత్తుకొని ఆసుపత్రికి పరుగుతీశాడు.

నిముషాలమీద ఇవ్వవలసిన ట్రీట్‌మెంటు ఇచ్చారు.

చావు బ్రతుకుల మధ్య మత్తుగ చిత్తరంజన్ ప్రాణాలు కొట్టుమిట్టాడుతున్నాయి. సుజన పిచ్చిదానిలా మంచం ప్రక్కన కూర్చుంది. ఎప్పటికో వుబ్బివున్న కనురెప్పలను మెల్లిగా విప్పాడు. పెద్దవైన కంటి పాపల్లో ఎన్నోభావాలు. అమ్మను ఇప్పటికే బాధపెట్టాను. ఇక ఏ మాత్రము బాధ పెట్టకూడదు. కాని తను విధించుకున్న శిక్ష న్యాయమైనదేనా? నిజం తెలుసుకోకుండ చనిపోయినా ఆత్మకు శాంతి వుండదు. అని ఆ పిల్లవాడి భాషకందని భావాలు.

"అ...మ్మా...మా...నా...న్న.. ఎ...వి ఎవరు?" అడిగేశాడు.

"బాబూ!!!"

ఆ మాటలు విన్న నిరంజన్ పులిక్కి పడ్డాడు. తాను ఎన్నోసార్లు ఆ మాట అడగాలనుకున్నాడు. తనకా ధైర్యం లేకపోయింది.

సుజన తన కన్నకొడుకుని దీర్ఘంగ చూసింది. కంటిరెప్పలు వాలిపోయి అంతా స్పష్టంగ చూడగలిగింది.

ఎప్పుడో మరచిపోయాననుకున్న సంఘటన కళ్ళముందు నిల్చింది.

* * *


సంధ్యా సమయము. సూర్యుడు కొండ చాటు నున్నాడు. పార్కులో సుజన కమలాకర్

# గుడ్ బై

కొరకు ఎదురు చూస్తుంది. సుజన ప్రేమకు వయస్సు మూడేళ్ళు. బి. ఎ. పూర్తిచేసింది. పెళ్ళి ప్రయత్నాల్లో వుండమని అమ్మ-నాన్నని హెచ్చరిస్తూ వుంటే వినింది.

ఆ ప్రయత్నాలేవో గట్టిపడక ముందే కమలాకర్‌తో ఓ నిశ్చయానికి వస్తే మంచి దనిపించి పెళ్ళి విషయం ఎలా ఎత్తాలి? అనుకుంటూ నేలపై గీతలు గీస్తుండగా కమలాకర్ వచ్చి కూర్చుంటూ "సారీ! లేటైంది!" అన్నాడు.

అతని గొంతులో ఉత్సాహం, ముఖంలో సంతోషం లోపించినట్టుంది సూటిగ సుజన




"మీరు 'బ్లాక్ అండ్ వైట్' లో తీయబోయే చిత్రంలో తప్పక నటిస్తాను. అలాగే డబ్బు కూడా ఓ లక్ష 'బ్లాక్' లోనూ మిగతాది 'వైట్' లోనూ ఇవ్వండి!"

కళ్ళల్లోకి చూడలేక ముఖం తిప్పేసాడు.

అతనిలోని మార్పును గుర్తించి "అలా వున్నారేం" అంది.

'మా నాన్నగారు వచ్చారు!"

"...?..."

"యాభై వేల కట్నంతో పెళ్ళి సంబంధం నిశ్చయం చేసుకుని నన్ను తీసుకు పోటానికి వచ్చాడు."

"?..."

"నాన్నతో వెళ్ళక తప్పదు. సుజన నీవు నన్ను పిరికివాడ్నని, వ్యక్తిత్వం లేదని దూషించవచ్చు కాని నా కెప్పుడూ డబ్బుమీద వ్యామోహం లేదు. మా ఇంటి పరిస్థితులు నా పెళ్ళి మీదనే ఆధారపడి వున్నాయని నాన్న యిప్పుడు చెప్పేవరకు తెలియదు...నా స్వార్థం చూసుకొని నా ప్రేమ కోసం వారిని కష్టపెట్టలేను..."

"... ... ...!"

"నన్ను క్షమించమని అడగటం లేదు. మనుష్యుల బలహీనతలు వాటిని కల్పించే పరిస్థితులు అర్థం చేసుకోమంటాను..."

"... ... ...!"

"సుజనా! ఇలా నీతో మాట్లాడుతుంటే మనస్సు సిగ్గుతో చచ్చిపోతుంది. మా వాళ్ళకి కావలసింది కట్నం... నాకు... నాకు... నీవు కావాలి సుజనా! మీ వాళ్ళు ... కట్నం... ఇచ్చుకోగలరా!"

సిగ్గుతో చచ్చిపోతున్నానంటూ ప్రేమించానన్న అభిమానం లేకుండా అలా అడుగుతున్న కమలాకర్ వైపు చూట్టానికే సిగ్గుపడినట్లు తలవంచుకుంది.

అంత కట్నం ఇచ్చుకోగల తాహతువున్నా కమలాకర్‌ని స్వంతం చేసుకోదు అదే నిజం అనుకుంది సుజన.

సూర్యుడు లేని వెలుతురు ఎంతోసేపు వుండదు. ఒకరికొకరు గుడ్‌బై చెప్పుకుని స్నేహితుల్లా విడిపోయారు.

వారిమధ్య ఉండినది స్నేహమైన ప్రేమ. తనేమి పోగొట్టుకోలేదు: అందుకే అతనిని అంత సులువుగా మర్చిపోగలిగింది.

సుజన నిలువెల్లా వణికిపోతూ "బాబూ" అంది.

"బాబూ...! మీ నాన్న నిరంజన్. మీ నాన్న అనుకున్న తప్పు మీ అమ్మ చెయలేదురా...నీ పుట్టుక పవిత్రమైంది. నమ్మురా నాన్నా..."

నిండిపోయిన పెదవుల మధ్య సూర్యుడుదయించినట్లుంది...చిత్తరంజన్ నవ్వు.

"అమ్మ మంచిది" మాట గొంతులో గురగుర మంది. కాళ్ళవైపుకి వచ్చి నిల్చున్న నిరంజన్ని నిర్భయంగా చూశాడు.

"డా...డీ...గుడ్...బె...బైయ్" అతి కష్టంగ మాటలు కూడబలుక్కుని పలికాడు.

"బాబూ చిత్తా" కాళ్ళను కౌగలించుకున్నాడు నిరంజన్.

తండ్రి కన్నీటిలో కారిపోతున్న ప్రేమలో చిత్తరంజన్ అంతిమయాత్ర చేశాడు.